

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

వినియోగదారులు సహకరించాలి

ప్రజాశక్తి - ఏలూరు

ఈ నెల 21వ తేదీన ఏలూరు ఒకటో పట్టణంలో ఉన్న కోటదిబ్బ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి మెయిన్ బజార్ ఫీడర్, 11 కెవి కొత్త వెంకన్న ట్యాంక్ ఫీడర్లకు లైన్ మరమ్మతుల నిమిత్తం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ సమయంలో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలోని రిక్షా ఘాటి, ఏడు గోలీల సెంటర్, వేణు గోపాల స్వామి టెంపుల్, విజయ లక్ష్మీ థియేటర్, బుద్ధపార్క్, వంట కాలువ రోడ్డు, టీచర్స్ కాలనీ, కుండి సెంటర్, సెనగపప్పు బజార్, ఎల్యయాల సంద పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఆపరేషన్ కెఎం.అంబేద్కర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

తడుల కోసం తప్పని తిప్పలు..!

మినుము పైరుకు నీరందక తగ్గనున్న దిగుబడులు

తడిసి మోపెడైన పెట్టుబడి ఖర్చులు



ట్రాక్టర్ ఇంజిన్ ద్వారా చేలకు నీటి తోడకం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని ప్రధాన పంట కాలువలకు ఎట్టకేలకు నీరు విడుదల చేయడంతో మినుము పైరుకు రైతులు నీటి తడులు ముమ్మరంగా పెడుతున్నారు. ఒకవైపు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని తాగునీటి చెరువులను నింపుకుంటుండగా, మరోవైపు రైతులు చేలకు నీటి తడులు పెడుతున్నారు. మినుము పైరు ప్రస్తుతం పూత, పిందె దశలో ఉంది. ఈ సమయంలో పైరుకు నీటి అవసరం ఎక్కువ. రైతులు ప్రధాన పంట కాల్వల ద్వారా, బ్రాంచ్ కాలువల ద్వారా వస్తున్న నీటిని ఇంజిన్లతో తోడుకుని ట్యూబుల ద్వారా మినుము చేలను తడుపుతున్నారు. చేల్లో తేమశాతం లేక ఎండిపోతున్నాయి. దీనికి తోడు ఎండలు కూడా పెరగడం, తెగుళ్ల నివారణకు పురుగుమందులు అధికంగా పిచికారి చేయడంతో మందుల వేడికి పైరు ఎండిపోతుంది. ప్రస్తుతం మినుముల ధర క్వింటాల్‌కు రూ.7,400 ఉందని, ఖర్చులు మాత్రం తడిసి మోపెడయ్యాయని రైతులు చెబుతున్నారు. మద్దతు ధర క్వింటాల్‌కు రూ.పది వేలు ఉంటే తప్ప గిట్టుబాటు కాదని, తాము కష్టాల నుండి బయటపడేది లేదని రైతులు చెబుతున్నారు. ఎకరాకు విత్తు నుండి ఇప్పటివరకు రూ.40 వేలు పైబడి ఖర్చులయినట్లు రైతులు తెలిపారు. ఎకరం తడపడానికి ఆయిల్, ఇంజన్ అద్దె, మనిషి కూలి, ట్యూబుల ఖర్చులు కలిపి రూ.7 వేలు అవుతుందని చెబుతున్నారు. ఎండల తీవ్రత అనూహ్యంగా పెరగడం, భూమిలో తేమశాతం లేకపోవడంతో పైరు ఎండిపోయినట్లు రైతులు చెబుతున్నారు. జనవరి 10న కాలువలకు నీటి విడుదల ఆపేయడంతో పైరు ఎండిపోయి ప్రస్తుతం ఈ దుస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. సంక్రాంతి వరకు కాలువలకు నీరిచ్చి ఉంటే ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చేవని, ప్రస్తుతం ఐదు క్వింటాళ్లు కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. దీనికితోడు తెగుళ్ళు గోరుచుట్టుపై రోకలిపోటులా పరిణమించాయని, ఈ నేపథ్యంలో ఉన్న పంటనైనా కాపాడుకోవాలంటే ఫిబ్రవరి 25వ తేదీ వరకైనా నీరందించాలని రైతులు కోరుతున్నారు.

స్కూల్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

జల్లేరు వాగు వద్ద పక్కకు ఒరిగిన బస్సు

ట్రాక్టర్ సాయంతో లాగిన స్థానికులు

ప్రమాద సమయంలో బస్సులో సుమారు 50 మంది విద్యార్థులు



వాగు వద్ద పక్కకు ఒరిగిన స్కూల్ బస్సు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

స్కూల్ పిల్లల బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. పిల్లలను తీసుకెళ్తున్న బస్సు అదుపుతప్పి ఒరిగింది. వాగులో పడకుండా బస్సును స్థానికులు ట్రాక్టర్ సాయంతో లాగారు. ఈ ఘటన పట్టెన్నపాలెం జల్లేరు వాగు వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... జంగారెడ్డిగూడెంలోని శ్రీవెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన స్కూల్ బస్సులో బుట్టాయగూడెం మండలంలోని సుమారు 50 మంది పిల్లలు బుధవారం ఉదయం పాఠశాలకు బయలుదేరారు. ఈ క్రమంలో స్కూల్ బస్సు పట్టెన్నపాలెం జల్లేరు వాగు వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి పక్కకు ఒరిగిపోయింది. దీంతో పిల్లలు భయాందోళనకు గురయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ట్రాక్టర్ బస్సును లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పిందని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఊపిరీ పీల్చుకున్నారు.

పట్టెన్నపాలెం-రామారావుపేట సెంటర్‌కు మధ్యలో ఉన్న జల్లేరు వాగుపై వంతెన పనులు ఇంకా పూర్తి కాకపోకవడంతో పక్కనే తాత్కాలిక రోడ్డు వేశారు. ఈ రోడ్డు అధ్వానంగా గోతులతో అధ్వానంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. వంతెన పూర్తి కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ హై లెవెల్ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతున్నారు.

దిడ్ల వీరరాఘవులుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దిడ్ల వీర రాఘవులుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి గళం విప్పి ప్రభుత్వంపై పోరాడే రాఘవులుకు పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ పార్టీలకు అతీతంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో గిరిజన సంఘం నాయకులు పట్ల లక్ష్మయ్య, డివైఎఫ్ఐ నాయకులు పి.రమేష్, సిఐటియు నాయకులు వలీపాషా, తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు గెలుపు కోసం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల్లో పట్టభద్రులను కలిసి ఓటును అభ్యర్థించారు. గత పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజల కోసం, ఉద్యోగుల కోసం ఏ విధంగా పోరాడారో వివరించారు. సామాజిక స్పృహ కలిగిన దిడ్ల వీరరాఘవులును గెలిపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులకు ఉందన్నారు.



కుక్కునూరులో ప్రచారం

వంతెన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

సిపిఎం జిల్లా కమిటీ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జంగారెడ్డిగూడెం మండలం పట్టెన్నపాలెం వద్ద ఉన్న జల్లేరు వాగుపై వంతెన నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జల్లేరు వాగుపై వంతెన నిర్మాణం గిరిజనుల కల అని, ఏజెన్సీ ముఖద్వారంగా చెప్పుకునే ఈ ప్రాంతం నుండి అటు తెలంగాణ, ఇటు జంగారెడ్డిగూడెం రావాలంటే ఈ జల్లేరు వాగు దాటాలని పేర్కొన్నారు. 2018లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం రూ.ఐదు కోట్ల అంచనాతో జల్లేరు వాగుపై వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం దానిని పట్టించుకోలేదని తెలిపారు. దీంతో పట్టెన్నపాలెం కాల్వలో ప్రమాదాలు అనేకం జరిగాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ఈ ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. 25 విద్యార్థులతో కూడిన స్కూల్ బస్సు రెడ్డిగణపవరం తదతర ప్రాంతాల నుంచి జంగారెడ్డిగూడెం వస్తుండగా పట్టెన్నపాలెం వంతెన వద్ద పక్కకు జారిందని, తృటిలో పెనుప్రమాదం తప్పిందని తెలిపారు. చాలా ప్రమాదకరంగా ఉన్న ఈ మార్గంలో ఆర్‌టిసి బస్సుల రాకపోకలు నిలిపివేశారని పేర్కొన్నారు. ఈ వంతెన పూర్తికాకపోవడం వల్ల గతంలో జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన దళిత కూలీలు 16 మంది ట్రాక్టర్‌పై నుంచి కొట్టుకుపోయారని, పట్టెన్నపాలెం కు చెందిన పి.శ్రీనివాసు ఉదయం పాలు తీయటానికి ఇదే మార్గంలో వెళ్లి కాలువలో పడి చనిపోయారని గుర్తు చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం తగదని తెలిపారు. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు, ప్రమాదాలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఈ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో కెఎస్.లక్ష్మణరావును గెలిపించాలి

ప్రజాసంఘాల నేతల ప్రచారం



ముదినేపల్లిలో...

ప్రజాశక్తి - ముదినేపల్లి

కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మిక, కర్షక, మహిళ, వివిధ ప్రజా సంఘాలు బలపరిచిన అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి, రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల నాయకులు కోరారు. బుధవారం ముదినేపల్లిలోని పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంఎల్‌సితో పాటు ప్రజా సంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎంఎల్‌సిగా శాసనమండలిలో ప్రజల గొంతు వినిపించడంతో పాటు నిరుద్యోగ సమస్యలపై రైతాంగ, కార్మిక సమస్యలపై, అన్ని తరగతుల ప్రజల సమస్యలపై ప్రత్యక్ష ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. నిరంతరం ప్రజల సమస్యలపై పనిచేసే లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు, సిఐటియు నాయకులు జక్కుల మహేష్, చిన్నం మాధవ, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ పాల్గొన్నారు.

మండవల్లి : ఉభయ కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక ప్రజాసంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి గోపీమూర్తి కోరారు. కెఎస్.లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ మండలంలోని విద్యాసంస్థల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపీమూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎలుగెత్తి పోరాడే శక్తి ఒక్క పిడిఎఫ్ అభ్యర్థులకు మాత్రమే ఉందన్నారు. స్వలాభం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. లక్ష్మణరావు విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి పాలకులు ప్రజల జీవితాలను ఫణంగా పెట్టి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలను తీసుకొస్తున్నారని విమర్శించారు. పాలకుల తప్పుడు విధానాలు ప్రశ్నించి ప్రజా సమస్యలను లేవనెత్తి పరిష్కారం కోసం కృషి చేసే లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఈ ప్రచారంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహంకాళిరావు, జిల్లా కమిటీ సభ్యులు చిన్న మాధవ, సిఐటియు నాయకులు జక్కుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



మండవల్లిలో...

కలిదిండి : ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా సంఘాలు బలపరిచిన నిజాయితీ నిబద్ధతకు మారుపేరైన పిడిఎఫ్ అభ్యర్థి, విద్యావేత్త మేధావి కెఎస్.లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో పలు ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ కెఎస్.లక్ష్మణరావు విజయం చారిత్రక అవసరమన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు నిరాశతో ఉన్న ఈ దశలో వారి సమస్యలపై పిడిఎఫ్ ఎంఎల్‌సిలు మాత్రమే ప్రభుత్వాన్ని ప్రశ్నించగలరన్నారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న కెఎస్.లక్ష్మణరావును గ్రాడ్యుయేట్స్ అందరూ ఏకమై గెలిపించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. తొలుత మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృత ప్రచారం చేసి కెఎస్.లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహంకాళిరావు, సిఐటియు మండల కార్యదర్శి జక్కుల మహేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్.పవన్, రైతు సంఘం నాయకులు వి.భాస్కరరావు, బి.రామనాగేంద్రం, జి.వినోద్, పలు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైటెక్ ప్రకృతి వ్యవసాయం అభినందనీయం

జర్మనీ ప్రతినిధి బృందం



ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలిస్తున్న బృందం

ప్రజాశక్తి - ఏలూరు

ప్రకృతి వ్యవసాయం, రసాయన వ్యవసాయం మధ్య గల వ్యత్యాసాలు నిజంగా ఆశ్చర్యకరంగా ఉన్నాయని, ప్రకృతి వ్యవసాయ విధానాలు అధిక ప్రయోజనాలను స్పష్టంగా ప్రదర్శిస్తున్నాయని జర్మనీ ప్రతినిధి బృందం ప్రశంసించింది. జర్మనీ బృందం రాష్ట్రంలో ఐదు రోజుల పర్యటనలో భాగంగా మూడో రోజు బుధవారం జిల్లాలోని ఏలూరు మండలం వెంకటాపురం గ్రామంలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించింది. ముందుగా బృందం సభ్యులు టి.జ్యోతి పొలంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో అనుసరిస్తున్న ఎ-గ్రేడ్ వరి మోడల్‌తోపాటు కాంపాక్ట్ బ్లాకులను కూడా పరిశీలించారు. ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పిఎండిఎస్), వరి ఎ-గ్రేడ్ మోడల్ నిర్మాణం, వారి పంటలో గట్ల విస్తరణ ద్వారా పలు పంటలు పండించడం, పంటల నుంచి వచ్చే దిగుబడులు, ఆదాయం, దేశీయ విత్తనాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై పరిశీలించింది. ఈ సందర్భంగా కోడిగుడ్డు నిమ్మరస ద్రావణం, పుల్లటి మజ్జిగ మరియు వేప గింజల కాషాయం వంటి బయో-ఇన్‌పుట్లను వరి పొలాలపై పిచికారీ చేయడానికి డ్రోన్లను ఉపయోగించిన తీరు ప్రత్యేకంగా ఆకట్టుకుందని బృందంలోని మరో సభ్యుడు లుకాస్ 'హైటెక్ ప్రకృతి వ్యవసాయం'గా అభివర్ణించారు. అనంతరం తమ భవిష్యత్ ప్రణాళికల గురించి లుకాస్ మాట్లాడుతూ జర్మనీలో వ్యవసాయ పర్యావరణ పరిశోధన, శిక్షణ కేంద్రం స్థాపించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రైతులు అత్యధిక సంఖ్యలో అధిక విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేయడం అభినందనీయమన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని తమ దేశంలో పెద్దఎత్తున అనుసరించాలని లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతినిధి బృందం కామవరపుకోట మండలం ఆడమిల్లిలో ఎస్.కె.నవీన్నా పొలంలో ఎటిఎం (ఎనీ టైమ్ మనీ) మోడల్‌ను సందర్శించి ప్రకృతి వ్యవసాయం సుస్థిరత, లాభదాయకతను తెలుసుకున్నారు.

జిబిఎస్‌పై అప్రమత్తంగా ఉండాలి

అనుమానాస్పద కేసులను గుర్తించి చర్యలు చేపట్టాలి

మాతా శిశుమరణాల నివారణే లక్ష్యంగా పనిచేయాలి

కలెక్టర్ కె.వెట్రిసెల్వి



మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

గులియన్ బారి సిండ్రోమ్ (జీబిఎస్) వ్యాధిపై వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిబిఎస్, ఇమ్యూనైజేషన్, మాతా శిశుమరణాల నివారణ తదితర వైద్యపరమైన అంశాలపై డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ సతీష్, డిఎంహెచ్ఒ డాక్టర్ ఆర్.మాలిని, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ నాగేశ్వరరావు, ఎన్‌టిఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్‌లతో కలిసి ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిబిఎస్ వ్యాధిని ఎదుర్కోవడానికి వైద్యాధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. దీనిపై ఎటువంటి అపోహలకూ తావులేకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అనుమానాస్పద కేసులను గుర్తించిన వెంటనే డిఎంహెచ్ఒ, డిసిహెచ్ఎస్‌తోపాటు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైతే సంబంధిత కేసులకు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయాలన్నారు. జిబిఎస్ వ్యాప్తి, కారణాలు, నిరోధానికి తీసుకోవల్సిన చర్యలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. వ్యాధి నిర్ధారణకు, అదుపు చేసేందుకు అవసరమైన సదుపాయాలు, మందులు, చికిత్స అందుబాటులో ఉన్నాయనే సమాచారాన్ని ప్రజలకు అవగాహనపర్చాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రమైన తాగునీరు, ఆహారాన్ని తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ వ్యాధి లక్షణాలు ఏవైనా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

వైద్యాధికారుల పనితీరు మెరుగుపడాలి

జిల్లాలో వైద్యాధికారుల పనితీరులో మరింత మార్పు రావాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, దీనికి వారి ఆరోగ్య నివేదికను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. జిల్లాలో మాతాశిశు మరణాల నివారణే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. నూరుశాతం ఇమ్యూనైజేషన్ కార్యక్రమం జరగాలన్నారు. హాజరు విషయంలో నూరుశాతం కన్పించాలని, ఏరియా ఆసుపత్రుల మాదిరిగానే మిగిలిన ఆసుపత్రుల్లోనూ హాజరు శాతం మెరుగుపడాలని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే విషయాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యరంగంలో ఆయా అంశాలవారీగా మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లో సాధించిన ప్రగతిని పరిశీలించుకుంటూ ఆయా ఆరోగ్యపరమైన అంశాల్లో జిల్లాను ముందుంచాలన్నారు.

జిబిఎస్ లక్షణాలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జిబిఎస్ ఒక అరుదైన తీవ్రమైన నాడి సంబంధిత వ్యాధి. మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ, నరాలపై దాడి చేయడం వల్ల వచ్చే వ్యాధి ఇది. దీని కారణంగా కాళ్లు చేతులు బలహీన పడటం, చలనం తగ్గిపోవడం, కొన్నిసార్లు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి. ఈ వ్యాధి బాక్టీరియల్, వైరస్ ద్వారా సంక్రమిస్తుంది. కలుషితమైన ఆహారం, నీరు తాగడం వల్ల వచ్చే అవకాశం ఉంది.

లక్షణాలు: చేతుల్లో, కాళ్లలో నిస్సత్తువ. కాళ్ల నుండి చేతులకు తిమ్మిర్లు వ్యాపించడం, తీవ్రమైన నరాల నొప్పి. నిలబడడం, నడవడం కష్టంగా ఉండటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలి. చికిత్సలో అశ్రద్ధ కనపరిచిన, ఊపిరితిత్తుల మీద బాక్టీరియా, వైరస్ దాడి చేయడం వల్ల మనిషి మరణించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

చికిత్స: ప్రాథమిక దశలోనే గుర్తిస్తే దీని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ప్లాస్మా ఎక్స్ఛేంజ్ థెరపీ, ఇమ్యునో గ్లోబిన్ థెరపీ వంటి పద్ధతులు ఉపయోగిస్తారు. చికిత్స పూర్తిస్థాయిలో తీసుకుంటే నరాల బలహీనత నుండి నెమ్మదిగా పూర్తిస్థాయిలో కోలుకోవచ్చు.

జాగ్రత్తలు: మొదట లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవాలి. చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. పరిశుభ్రమైన ఆహారాన్ని, తాగునీటిని తీసుకోవాలి. వంద డిగ్రీల సెల్సియస్ వరకు కాచి, చల్లార్చిన నీరు తాగడం ద్వారా నూరుశాతం ఈ వ్యాధిని నివారించొచ్చు.

నాగ హనుమాన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

ఐదుగురు కూలీలకు గాయాలు



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - దెందులూరు

మండలంలోని ముప్పవరం గ్రామపంచాయతీ పరిధిలోని తవుడు నుంచి ఆయిల్ సేకరించే నాగ హనుమాన్ ఫ్యాక్టరీలో బుధవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు గాయాలపాలయ్యారు. వారిలో ఎస్‌కె.పీర్‌సాహెబ్ (గుండుగోలను), పింకీ దుర్గాప్రసాద్(భీమడోలు) తీవ్ర గాయాలపాలయ్యారు. మిగిలిన ముగ్గురు నందులాల్ చౌదరి, గణపతి, సురేంద్ర స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఏలూరు ఆంధ్ర హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. మణిపాల్ ఆసుపత్రిలో పీర్ సాహెబ్, దుర్గాప్రసాద్ చికిత్స పొందుతున్నారు.

ఫ్యాక్టరీలోని ఎక్స్‌ట్రాక్టర్ వద్ద ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. సుమారు నాలుగు రోజుల క్రితం ఎక్స్‌ట్రాక్టర్లో ఉండే చైన్ మరమ్మతులకు గురవడంతో అక్కడ పని నిలిపివేశారు. వైట్ పెట్రోల్ ఆవిరి సదరు ఎక్స్‌ట్రాక్టర్ వద్ద గాలిలో ఉంది. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఐదుగురు వ్యక్తులు ఎక్స్‌ట్రాక్టర్ వద్ద పని చేస్తున్నారు. ఇనుప సుత్తితో అక్కడ అడ్డుగా ఉన్న రేకును కొట్టడం వల్ల దాని నుంచి వచ్చిన నిప్పు రవ్వలు గాలిలో ఉన్న పెట్రోల్ ఆవిరితో కలవడంతో ఈ ప్రమాదం ఏర్పడినట్లు నిపుణులు తెలియజేస్తున్నారు.

గ్రూపు-2 పరీక్షలకు సమన్వయ అధికారుల నియామకం

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 23న నిర్వహించనున్న గ్రూపు-2 మెయిన్ పరీక్షలకు సీనియర్ జిల్లా అధికారులను సమన్వయ అధికారులుగా నియమిస్తూ కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో గ్రూపు-2 మెయిన్ పరీక్షల పర్యవేక్షణకు జిల్లా జాయింట్ కలెక్టర్ వారిని కోఆర్డినేటర్‌గా నియమించారు. ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేసిన ఆరు పరీక్షా కేంద్రాలకు సమన్వయ అధికారులను నియమించారు. పెదపాడు మండలం వట్లూరు సర్ సిఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రానికి జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు, వట్లూరు సిఆర్‌ఆర్ పాలిటెక్నిక్ కళాశాల సెంటర్‌కు డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, ఏలూరు సిఆర్‌ఆర్ కళాశాల (డిగ్రీ బ్లాక్) సెంటర్‌కు డ్వామా పీడీ కెవి.సుబ్బారావు, వట్లూరు సిఆర్‌ఆర్ మహిళా కళాశాల సెంటర్‌కు వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, పెదవేగి మండలం దుగ్గిరాలలోని ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల సెంటర్‌కు సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ డి.వాణి, ఏలూరు జిజిహెచ్‌కు ఎదురుగా ఉన్న సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల సెంటర్‌కు జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎస్.రామ్మోహన్‌ను నియమించారు. సంబంధిత లైజన్ అధికారులు గ్రూపు-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తుగా ఆయా పరీక్షా కేంద్రీల్లో సిట్టింగ్ ఏర్పాట్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు పరిశీలించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉపాధి కల్పించాలని వినతి

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి పరిధిలో ఉన్న లారీలకు ఉపాధి కల్పించాలని కోరుతూ ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్‌కు చింతలపూడి శ్రీ ఆంజనేయ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ చింతలపూడిలో లారీ ఓనర్స్ అసోసియేషన్ స్థాపించి 25 ఏళ్లు అవుతుందన్నారు. తమ లారీ అసోసియేషన్ పరిధిలో ఉన్న లోడ్లు తమ లారీలతో తాము తోలుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు చింతలపూడి లారీ అసోసియేషన్ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అసోసియేషన్ తరపున రవాణా చేస్తున్నామన్నారు. కాని ఇప్పుడు మొక్కజొన్న రవాణ చేసే విషయంలో 15 మంది కాంట్రాక్టర్లు చింతలపూడి, లింగపాలెం పరిధిలో మొక్కజొన్న టెండర్లు వేసి చింతలపూడి, లింగపాలెం లారీలకు ఉపాధి కల్పించకుండా వేరే ప్రాంతం నుంచి లారీలను తీసుకొచ్చి ఆ లారీలను తిప్పుతున్నారన్నారు. దీంతో చింతలపూడి పరిధిలో ఉన్న లారీలకు ఉపాధి కోల్పోతున్నామన్నారు. చింతలపూడి, లింగపాలెం పరిధిలో లారీలకు రవాణా ఉపాధి కల్పించాలని, రవాణా రేట్లు కూడా పెంచాలని కోరారు.

21 లోగా ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలి

ప్రజాశక్తి - ఏలూరు

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 21వ తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు 16 వేల ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారని, మిగిలిన వాటిని ఈ నెల 21వ తేదీలోగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు వినియోగించుకునేలా ఓటరు స్లిప్పుల పంపిణీ జరగాలని తెలిపారు.

పోలవరం: ఈ నెల 27వ తేదీన జరిగే గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నామని పోలవరం తహశీల్దార్ సాయిరాజు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు విఆర్‌ఒలు, బిఎల్‌ఒలు గ్రామాలవారిగా ఓటర్ స్లిప్పులును ఓటర్లకు అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో 1,016 మంది గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఓట్లు ఉన్నాయని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ రెండు పోలింగ్ కేంద్రాల నెంబర్లు 254, 255లో ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరికైనా ఓటరు స్లిప్పు ఇంటికి అందకపోతే తహశీల్దార్ కార్యాలయంలో పొందవచ్చని తహశీల్దార్ సాయిరాజు తెలిపారు.

పిల్లల సమగ్రాభివృద్ధి కీలకం

ప్రజాశక్తి - టి.నరసాపురం

పిల్లల సమగ్రాభివృద్ధి కీలకమని ఎంఇఒ టి.రామ్మూర్తి, ఐసిడిఎస్ సిడిపిఒ మాధవి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి విద్యను బలోపేతం చేయడానికి, నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీ ప్రైమరీ 1, 2 పిల్లలు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి సాధించడానికి జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ పి.మాధవి, ప్రధానోపాధ్యాయులు ఆర్‌విజి.కృష్ణారావు, సూపర్‌వైజర్లు ఎం.లక్ష్మి, జి.ఉషారాణి, డిఆర్‌పిలు జిసిఎన్‌విఎస్.కృష్ణారావు, ఎంవివి.సుబ్బారావు, టి.రామాంజిబాబు, సిఆర్‌ఎంటిలు రమేష్, రాజేష్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం : పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో రోజు జరుగుతున్న జ్ఞానజ్యోతి సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ కేంద్రాన్ని ఏలూరు జిసిడిఒ బి.నవీన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు శిక్షణ ముఖ్య ఉద్దేశాలు, లక్ష్యాల గురించి వివరించారు. అనంతరం నవీన మాట్లాడుతూ అంగన్వాడీ చిన్నారులకు మెరుగైన విద్య అందించే విధంగా జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీకాంతం, డిఆర్‌పిలు మూర్తి, వజీర్, స్వామి అయ్యప్ప, ఉపాధ్యాయులు, సిఆర్‌పి దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : పట్టణంలోని జడ్‌పి బాలికల హైస్కూల్‌లో సమగ్ర శిక్ష, ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు బుధవారం జ్ఞాన జ్యోతి శిక్షణ అందించారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం, విద్యార్థుల స్వభావం, పిల్లల పెరుగుదలపై ప్రభావం చూపే అంశాలు, అభ్యసన, సమగ్ర అభివృద్ధి అంశాలపై శిక్షణ అందించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించే పవర్ పాయింట్స్‌ను ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సిడిపిఒ కె.ధనలక్ష్మి, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్లు టి.రమాదేవి, ఎం.సత్యనారాయణ, కె.సురేష్, ఎస్‌కె.అన్వర్ భాషా, ఎల్.సులోచన పాల్గొన్నారు.

రైతులు విశిష్ట ఐడి సంఖ్య పొందాలి

ప్రజాశక్తి - ముసునూరు

రైతులందరూ విశిష్ట ఐడి నెంబర్ పొందాలని వ్యవసాయ శాఖ జిల్లా ఉన్నతాధికారి జి.విద్యాసాగర్ అన్నారు. మండలంలోని చింతపల్లి రైతు సేవా కేంద్రంలో రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందదర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలు, పంట నష్టపోయినప్పుడు ఆ రైతుకు వచ్చే నష్టపరిహారం లభించాలంటే, ఒక్కొక్కరికి, ఒక్కొక్క విశిష్ట ఐడి నెంబర్ కేంద్రకరించి రూపొందించాలన్నారు. ప్రతి రైతు ఆయా రైతుసేవా కేంద్రాల్లో విశిష్ట ఐడి నెంబర్‌ను పొందాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.సూరిబాబు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రాజశేఖరంను గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - చింతలపూడి

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిడిపి ప్రగడవరం గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి, యువ నాయకులు సుధీర్ రెడ్డి, రాజారెడ్డి కోరారు. ప్రగడవరం పంచాయతీలో పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఇంటిటింటికి వెళ్లి కూటమి అభ్యర్థి రాజశేఖరానికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము తిరుపతిరావు, కోప్పర్ల నాగరాజు, వెంకటరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల : ఎంఎల్‌సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గోపాలపురం ఎంఎల్‌ఎ వెంకట్రావు కోరారు. మండలంలోని మారంపల్లి గ్రామంలో ఎంఎల్‌సి ఎన్నికల బూత్ ఇన్‌ఛార్జుల సమావేశం టిడిపి మండలాధ్యక్షులు లంకా సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపాలపురం ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖరంను గెలిపించాలని కోరారు. ఆయనతో పాటు పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, దూళి రంగనాయకులు, నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ చెరుకూరి రమణారావు, జనసేన మండలాధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, బిజెపి మండలాధ్యక్షులు చిలక వీరస్వామి, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, ఏపూరి దాలయ్య, దేవరపల్లి వీరాస్వామి చౌదరి, మల్లిపెద్ది వెంకటేశ్వర పాల్గొన్నారు.

పట్టు పురుగుల పంటపై అవగాహన

ప్రజాశక్తి - ముసునూరు

పట్టు పురుగుల సాగులో రైతులు అధిక దిగుబడులు పొంది అధిక లాభాలు పొందవచ్చని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ ఉన్నతాధికారులు డి.వాణి, ఐ.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని ముసునూరు రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు పట్టుపురుగుల పంటపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.సూరిబాబు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రాజబాబు కుటుంబానికి ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలోని సిహెచ్.పోతేపల్లిలో ఎఎంసి మాజీ ఛైర్మన్, వైసిపి సీనియర్ నాయకులు చెలికాని రాజబాబు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను గోపాలపురం ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు గురువారం పరామర్శించారు. ఆయనతో పాటు పార్టీ మండలాధ్యక్షులు లంకా సత్యనారాయణ, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, దేవరపల్లి వీరస్వామి చౌదరి, యేపూరి దాలయ్య, మలిపెద్ది వెంకటేశ్వరరావు, పోలిన శ్రీను, రెగంటి రాంబాబు, బంగారం, వెంకటేశ్వరరావు, నాదెళ్ల వేణు ఉన్నారు.

నేరాలు - ఘోరాలు

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నవోదయం 2.0 అనే కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశానుసారం బుధవారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు చేశారు. ఈ దాడిలో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి రాజులపాటి శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అసిస్టెంట్ సూపరిండెంట్ సిహెచ్.అజయ్‌కుమార్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్‌షాప్‌లు నిర్వహించిన నాటు సారా తయారీ చేసినా, అమ్మినా, నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం విక్రయించినా, బెల్లపు ఊటను కలిగి ఉన్న భూ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, కైకలూరు,నూజివీడు సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపూడి : చింతలపూడి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండలంలోని నాగిరెడ్డిగూడెంలో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించగా గ్రామ శివారు అటవీ ప్రాంతంలో, పాత చెరువు పుంత వద్ద 30 కేజీల బెల్లాన్ని, ప్లాస్టిక్ డ్రమ్ములో నిల్వ ఉంచిన 300 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సామగ్రిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఏలూరు ఎఇఎస్‌జి.పాండురంగరావు తెలిపారు. దొరికిన ముడి సరుకు, బెల్లపు ఊటకు సంబంధించిన వ్యక్తి గురించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

షాపుల కూల్చివేతపై బాధితుల ఆందోళన

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరులోని సత్రంపాడులో హీరో హోండా షోరూం ఎదురుగా ఉన్న షాపులను నగరపాలక సంస్థ అధికారులు పోలీసు వారి సహకారంతో బుధవారం కూల్చివేశారు. 15 ఇక్కడే వ్యాపారాలు చేసుకుంటున్న తమకు కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తొలగించడంపై స్థానిక వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై కొందరు చిరు వ్యాపార యజమానులు మాట్లాడుతూ తాము గత 15 ఏళ్లుగా ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్నామని, ఫుట్‌పాత్‌కు 20 గజాల దూరంలో తమ వ్యాపారాలు ఉన్నాయని తెలిపారు. మున్సిపాలిటీ వారు అన్యాయంగా, అక్రమంగా తమ షాపులను కూల్చి వేస్తున్నారని గగ్గోలు పెట్టారు. కనీసం ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తమ షాపులను కూలగొట్టడం అన్యాయమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తమ షాపులను ఎలా కూలగొడతారని మున్సిపల్ వాహనాల కింద పడుకొని నిరసన వ్యక్తం చేశారు. తమ దుకాణాలకు అన్ని అనుమతులు ఇచ్చారని, కార్పొరేషన్‌కు పన్ను చెల్లిస్తున్నామని, ఫుడ్ ఆఫీసర్స్ నుంచి పర్మిషన్స్ తీసుకున్నామని, విద్యుత్ శాఖ వారు విద్యుత్ సరఫరా ఇచ్చి మీటర్లు బిగించారని, ప్రతి నెలా కరెంట్ బిల్లు కడుతున్నామని, ప్రతినెలా ట్రాఫిక్ చార్జీలను చెల్లిస్తున్నామని తెలిపారు. నెలవారి కొంత డబ్బును అధిక వడ్డీలకు తెచ్చి వ్యాపారాలు సాగిస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని, లేకపోతే తమ ప్రాణాలను సైతం తీసుకుంటామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక జెడ్‌పి గెస్ట్ హౌస్ వద్ద డ్రెయినేజీలపై, ఫుట్ పాత్‌లపై షాపులు నిర్వహిస్తుంటే మున్సిపల్ అధికారులు కన్నెత్తైనా చూడట్లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వీటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో సామాన్యులకు ఒక న్యాయం, రాజకీయ నాయకులు అండదండలు ఉంటే ఒక న్యాయమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి
దొడ్డి సాయిరాం, చిరు వ్యాపారి

గత 15 ఏళ్లుగా ఇక్కడ వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాం. మా బతుకు తెరువు ఈ షాపు మాత్రమే. దీనిని నమ్ముకుని ఆరు కుటుంబాలు బతుకుతున్నా యి. సత్రంపాడులోని పెద్దపెద్ద నాయకులు మాపై అనేక ఫిర్యాదులు చేసి మా షాపులు తీయించేస్తు న్నారు. ఇప్పటివరకు మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదు. బయట అధిక వడ్డీలకు సొమ్మును తెచ్చి వ్యాపారం చేసుకుంటున్నాం. ప్రభుత్వం వారు మాకు న్యాయం చేయాలి

వడ్డీకి తెచ్చి వ్యాపారం చేసుకుంటున్నాం
రమ్య, చిరు వ్యాపారి

నూటికి పది రూపాయలు వడ్డీకి తెచ్చి వ్యాపారం చేసుకుంటున్నాం. ఈ వ్యాపారం మీద ఆధారపడి 12 మంది చంటి పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాం. ఒక్కరోజు షాపు తీయకపోయినా మేము పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉంది. బతకడానికి దారి లేకుండా మా జీవనోపాధిని తీసివేయడం ఎంతో బాధగా ఉంది.

మెరుగైన వైద్య సేవలందించాలి

గాయాలపాలైన ఉపాధి కూలీలకు సిఐటియు నేతల పరామర్శ

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

కుంతలగూడెంలో చోటు చేసుకున్న ఘటన చాలా బాధాకరమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు అన్నారు. మండలంలోని కుంతలగూడెంలో ఉపాధి కూలీలను ట్రాక్టర్ ఢీకొనడంతో మహిళా కూలీ మృతి చెందగా, ముగ్గురు కూలీలు గాయాలపాలయ్యారు. గాయాలపాలైన ముగ్గురిలో ఇద్దరు పోశమ్మ, రాపాక నాగమణి కొయ్యలగూడెంలోని లలిత ప్రియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని సిఐటియు నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ చనిపోయిన అల్లే భాగ్యవతి కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలన్నారు.

తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలి

ప్రజాశక్తి - భీమడోలు

ఉత్తమ విద్యార్థులుగా మారే క్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని భీమడోలు శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ డి.సోహిని కోరారు. పాఠశాలలో నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఫ్యామిలీ బూమ్ వేడుకలను నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులను గౌరవించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. కుటుంబం, తల్లిదండ్రుల ప్రాధాన్యత తెలియజేయటం, వంటి అంశాల ఆధారంగా నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం పాఠశాల అకాడమిక్ డీన్ భార్గవ కిరణ్ ప్రస్తుత విద్యా సంవత్సరం పాఠశాల ప్రగతి, లక్ష్యసాధన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎఒ ముఖేష్‌బాబు, పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు సిబ్బందితోపాటు, అధిక సంఖ్యలో విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్షయ పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని దిగవల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జాతీయ క్షయవ్యాధి నివారణ వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.సునందకుమారి మాట్లాడుతూ ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు వస్తున్నా, క్రమేపి బరువు తగ్గుతున్నా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలు, మందులు, నైపుణ్యం కలిగిన వైద్యులు అందుబాటులో ఉన్నారని వివరించారు. ఆరోగ్యాల పట్ల ప్రజలు నిర్లక్ష్యం వహించవద్దని, కొద్దిపాటి లక్షణాలు కనిపించగానే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదిస్తే తగిన సమయంలో సరైన వైద్య సేవలు పొందడం ద్వారా ఆరోగ్యవంతులుగా అభివృద్ధి చెందుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలి'

నూజివీడు టౌన్ : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని నూజివీడు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గొల్లు దుర్గాదేవి కోరారు. ఈ మేరకు ఆమె రజకపేట, కొప్పులవెలమపేటలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గ్రాడ్యుయేట్ ఓటర్లను ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ వాకా రాంబాబు, సిరికి దివాకర్, గొంగాడి శోభనం, చిక్కవరపు జ్ఞానేంద్రరావు, నాగలక్ష్మి పాల్గొన్నారు.

తుక్కులూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని తుక్కులూరు గ్రామంలోని జెబిఎల్ వృద్ధాశ్రమంలో తిరివీధి లక్ష్మీరామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ తిరివీధి కృష్ణ మాట్లాడుతూ ఉచిత నేత్ర మెడికల్ క్యాంపులను నూజివీడు నియోజకవర్గంలోని నిరుపేదల నివాస ప్రాంతాలు, అభాగ్యులు ఉన్న ప్రదేశాల్లో కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఆయా క్యాంపుల్లో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ క్యాంపులను నూజివీడు నియోజకవర్గ ప్రజలు వినియోగించుకున్నట్లు తెలిపారు. మరికొన్ని క్యాంపులు నూజివీడు నియోజకవర్గ పరిసరాల్లో నిర్వహిస్తామని, పేదలు నివసించే ప్రాంతాల్లో వైద్యసేవలను ఉచితంగా అందించేందుకు తమ ట్రస్ట్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని వివరించారు. వైద్య సేవలు అవసరమైన పేదలు 9640324266 సంప్రదించవచ్చని తెలిపారు. మెడికల్ క్యాంపుల ద్వారా ఉచిత పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మెడికల్ క్యాంపుల నిర్వహణకు సహకరించినవారికి తిరివీధి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

డాక్యుమెంట్స్ పోయినవి

ఏలూరు జిల్లా, ఏలూరు కార్పొరేషన్, నిమమకాయల యార్డు వెనుక, ఎస్.ఎమ్.ఆర్. నగర్ కాపురస్తులు చెబతిని మేరీ సువర్ణం, భర్త: గుజ్జుల స్టాన్లి జాన్సన్ అను నేను ది.18-02-2025వ తేదీన నాయొక్క ఒరిజినల్ డాక్యుమెంట్సుని బ్యాగులో పెట్టకొని డి.ఇ.ఓ. ఆఫీసుకి వస్తుండగా మార్గమధ్యలో అనగా వసంతమహల్ వద్దకు వచ్చి హోటల్‌లో టిఫిన్ తిని తిరిగి బండి వద్దకు వచ్చి చూడగా లేవు. పోయినవి. **డాక్యుమెంట్స్, ఖాళీ ప్రామిసరీ నోట్లు 03, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమడోలు బ్రాంచి అకౌంట్ నెం. 34420659995 యొక్క చెక్ బుక్స్ రెండు బుక్ నెం.1: 383911 టు 383960 మరియు బుక్ నెం.2: 384011 టు 384060 గల రెండు చెక్ బుక్కులు** ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

గుజ్జుల స్టాన్లి జాన్సన్
తండ్రి: గుజ్జుల యేసుపాదం (లేటు),
ఏలూరు కార్పొరేషన్, నిమ్మకాయల యార్డు వెనుక, ఎస్.ఎమ్.ఆర్.నగర్, ఏలూరు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S. Shriram Finance Ltd. Aswaraopeta Branch Rep. by its Branch Manager it is stated that Smt. Manepalli Phatima Rani, W/o. Laxminarayana, 25 Years, Business, R/o. Ganijerla Village, Chinthalapudi Mandal, Eluru District is creating mortgage against her property shown below as security for the proposed trade loan. It anybody having any objection, they can send the objection to me or to my client within 5 days from the date of pubication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

Vacant house place of an extent of 242 Sq. Yards or Ac.0.05 cents in R.S.No.182-3 situated at Ganijerla Village, Chinthalapudi Mandal, Eluru District bounded by:
East: Panchayat CC Road.
South: Panchayat CC Road.
West: Place of Manepalli Maddi Ramudu.
North: Place of Kolikipam Janardhana Rao.

Kothagudem,
19-02-2025.

P.GANESH BABU
Advocate,
Kothagudem. Cell: 98492 46278

భీమవరం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.12(1744533)/2019/డి.బి తేది.18-02-2025

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో షార్టు టెండరు నోటీసు నెం.24(1-2) /BHI/General/2024-25/E1/E2 & షార్టు టెండరు నోటీసు నెం.24(3) /BHI/General/2024-25/E2 లోని జనరల్ ఫండ్స్ నుండి 3 పనులకు సంబంధించి **రూ.28.12 లక్షలతో** ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా టెండర్లు జి.వో.ఎమ్.ఎస్. నెం.94 లేక దానిపై ఇతర అనుబంధ జి.వోల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్లు నుండి కోరబడుచున్నవి.

మిగిలిన వివరములు ఇప్రొక్యూరుమెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమీషనరు, భీమవరం పురపాలక సంఘం, ప.గో.జిల్లా (సెల్: 9849906540, 9849906543) వారిని సంప్రదించగలరు.

సం/- **కమీషనరు, భీమవరం పురపాలక సంఘం**

గ్రామపంచాయతీ కార్యాలయం, బొద్దనపల్లి, ఆగిరిపల్లి మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం./2025 తేది.17-02-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం-బొద్దనపల్లి గ్రామపంచాయతీ యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియమకం చేయుటకు సీల్డు వేసిన టెండర్లు ది. 24-02-2025వ తేదిన ఉదయం గం. 11.30 ని॥లకు పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు గం. 12.30 ని॥లకు హాజరైన టెండరుదారులు సమక్షములో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	కాలము	ధరావత్తు (రూ॥)
1.	1) పారిశుద్ధ్యం-ప్రజారోగ్యం నిర్వహణ - 2 2) మంచినీటి సరపరా నిర్వహణ - 3 3) వీధి విద్యుత్ లైట్లు నిర్వహణ - 1	ది. 01-4-2025 నుండి 31-3-2026 వరకు 1 సం॥ము కాలము వరకు	రూ. 500/-

గమనిక:- నిధుల నిల్వలు బట్టి నెలకు ఒక పర్యాయము జీతాలు చెల్లించబడును.

సం/- **శ్రీ ఇ. రామకృష్ణ,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, బొద్దనపల్లి

గ్రామపంచాయతి కార్యాలయం, ఆచంటవేమవరం, ఆచంట మండలం

టెండరు ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, ఆచంటవేమవరం గ్రామ పంచాయితి యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియామకం చేయుటకు సీల్డు టెండర్లు ది.02-03-2025వ తేదీన ఉదయం గం.11.30 ని॥లకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు గం.12.30 ని॥లకు హాజరైన టెండరు దారలు సమక్షములో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	ఐటం వివరం	పోస్టుల సంఖ్య	చెల్లింవలసిన ధరావత్తు మొత్తం
1.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన నీటి సరఫరా పనులు నిర్వహణ కొరకు	4	రూ.100/-
2.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన పారిశుధ్య పనులు నిర్వహణ కొరకు	7	రూ.100/-
3.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన వీధి లైట్సు పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
4.	2025-2026 సం॥రం నకు గాను ఎలక్ట్రికల్ సామానులు సరఫరా		రూ.100/-
5.	2025-2026 సం॥రం నకు గాను ప్రజా ఆరోగ్య సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
6.	2025-2026 సం॥రం నకు గాను నీటి సరఫరా సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-

పి.చంద్రశేఖరరావు
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, ఆచంటవేమవరం

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలం, అత్తిలి గ్రామానికి చెందిన కర్రిమజ్జి ఆనందరావు, తండ్రి: అప్పారావు కు చెందిన అత్తిలి గ్రామములో **ఆర్.ఎస్.నెం. 847/7లో 110 1/2 గజముల స్థలమునకు చెందిన డాక్యుమెంట్ నెం.351/2001** డాక్యుమెంటు పోయినది. దొరకిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

అయినవల్లి వెంకటేశ్వరరావు
అడ్వకేట్, తణుకు.
సెల్: 9395375484

పాస్‌పోర్టు పోయినది

దొంగ సత్యారావు, భర్త: రాఘవులు, డోర్ నెంబర్: 4-206, పటమ్మపేట, చాగల్లు, ఏలూరు జిల్లా, ఎపి ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నేను 02-03-2017 లో వైజాగ్ పాస్‌పోర్ట్ ఆఫీసులో **P7904858** పాస్‌పోర్ట్ పొందియున్నాను. ది.20-01-2025 న నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ తీసికొని చాగల్లు నుంచి సత్యనారాయణపురం, భగ్గేశ్వరంలో ఉన్న మా బంధువు ఇంటికి పాస్‌పోర్ట్ గురించి మాట్లాడటానికి వచ్చి జెరాక్స్ తీయడానికి బైక్ పై వెళ్ళగా నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ దారిలో పడిపోయింది.ఎవరికైనా దొరికిన నా పై అడ్రస్ కు అందజేయగలరు. **నా సెల్ ఫోన్ 7995317904.**

గ్రామపంచాయతి కార్యాలయం, వల్లూరు, ఆచంట మండలం

టెండరు ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, వల్లూరు గ్రామ పంచాయితి యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియామకం చేయుటకు సీల్డు టెండర్లు ది.02-03-2025వ తేదీన ఉదయం గం.11.30 ని॥లకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు గం.12.30 ని॥లకు హాజరైన టెండరు దారలు సమక్షములో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	ఐటం వివరం	పోస్టుల సంఖ్య	చెల్లింవలసిన ధరావత్తు మొత్తం
1.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన నీటి సరఫరా పనులు నిర్వహణ కొరకు	4	రూ.100/-
2.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన పారిశుధ్య పనులు నిర్వహణ కొరకు	7	రూ.100/-
3.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన వీధి లైట్సు పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
4.	2025-2026 సం॥రం నకు గాను ఎలక్ట్రికల్ సామానులు సరఫరా		రూ.100/-
5.	2025-2026 సం॥రం నకు గాను ప్రజా ఆరోగ్య సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
6.	2025-2026 సం॥రం నకు గాను నీటి సరఫరా సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-

పి.చంద్రశేఖరరావు
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి,వల్లూరు

గ్రామపంచాయతి కార్యాలయం, పెనుమంచిలి, ఆచంట మండలం

టెండరు ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, పెనుమంచిలి గ్రామ పంచాయితి యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియామకం చేయుటకు సీల్డు టెండర్లు ది.02-03-2025వ తేదీన ఉదయం గం.11.30 ని॥లకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు గం.12.30 ని॥లకు హాజరైన టెండరు దారలు సమక్షములో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	ఐటం వివరం	పోస్టుల సంఖ్య	చెల్లింవలసిన ధరావత్తు మొత్తం
1.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన నీటి సరఫరా పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
2.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన పారిశుధ్య పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
3.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన వీధి లైట్సు పనులు నిర్వహణ కొరకు		రూ.100/-
4.	2025-2026 సం॥రం నకు గాను ఎలక్ట్రికల్ సామానులు సరఫరా		రూ.100/-
5.	2025-2026 సం॥రం నకు గాను ప్రజా ఆరోగ్య సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
6.	2025-2026 సం॥రం నకు గాను నీటి సరఫరా సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
7.	2025-2026 సం॥రం నకు గాను స్టేషనరీ బుక్స్ అండ్ పామ్స్ సమానులు సరఫరా		రూ.100/-

యస్.దుర్గాప్రసాద్
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, పెనుమంచిలి

గ్రామపంచాయతి కార్యాలయం, కోడేరు, ఆచంట మండలం

టెండరు ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, కోడేరు గ్రామ పంచాయితి యొక్క ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా సిబ్బందికి నియామకం చేయుటకు సీల్డు టెండర్లు ది.02-03-2025వ తేదీన ఉదయం గం.11.30 ని॥లకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు గం.12.30 ని॥లకు హాజరైన టెండరు దారలు సమక్షములో సదరు టెండర్లు తెరవబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	ఐటం వివరం	పోస్టుల సంఖ్య	చెల్లింవలసిన ధరావత్తు మొత్తం
1.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన నీటి సరఫరా పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
2.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన పారిశుధ్య పనులు నిర్వహణ కొరకు	2	రూ.100/-
3.	2025-2026 సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన వీధి లైట్సు పనులు నిర్వహణ కొరకు		రూ.100/-
4.	2025-2026 సం॥రం నకు గాను ఎలక్ట్రికల్ సామానులు సరఫరా		రూ.100/-
5.	2025-2026 సం॥రం నకు గాను ప్రజా ఆరోగ్య సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
6.	2025-2026 సం॥రం నకు గాను నీటి సరఫరా సామాగ్రి సామానులు సరఫరా		రూ.100/-
7.	2025-2026 సం॥రం నకు గాను స్టేషనరీ బుక్స్ అండ్ పామ్స్ సమానులు సరఫరా		రూ.100/-

యస్.దుర్గాప్రసాద్
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, కోడేరు

ది. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, ఏలూరు

ద్వారకా తిరుమల బ్రాంచి, టెంపుల్ రోడ్, ద్వారకా తిరుమల
ఫోన్ : 08829-271422, సెల్ : 9704678831

బహిరంగ వేలం ప్రకటన

ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ ద్వారకా తిరుమల బ్రాంచి, టెంపుల్ రోడ్, ద్వారకా తిరుమలలో ఈ దిగువ తెలిపిన బకాయిదారులు సదరు బ్యాంకులో పర్సనల్ ఋణములు తీసుకుని తిరిగి చెల్లించకపోవడం వలన బ్యాంకునకు తనఖా పెట్టిన స్థిరాస్తులను ఈ దిగువ తెలిపిన తేదీన సేల్ ఆఫీసరు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ ద్వారకా తిరుమల బ్రాంచ్ వారిచే ఈ దిగువ తెలిపిన తేదీన బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు వేలము పాటలో పాల్గొనవచ్చును. ఇతర వివరములకు బ్యాంకు పనిచేయు వేళలో బ్యాంకు మేనేజరు గారిని సంప్రదించవచ్చును.

వ. నెం.	ఇ.వి.నెం.	అప్పుదారు పేరు తండ్రి పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణము నెం.	సరిహద్దులు	చెల్లించవలసిన బకాయి	వేలం తేదీ	అప్పు నెం.
1.	176/ 2021-22	చిలుకూరి వెంకటేశ్వరరావు తండ్రి.వీరరాఘవయ్య హెచ్.లింగంపాలెం ద్వారకాతిరుమల (మం)	వేంపాడు, ద్వారకా తిరుమల మండలం	67-8బి	య.0.05ట్లు లేదా 242 చ॥గ॥లు	తూర్పు:రోడ్డు భీమేశ్వరరావు స్థలం దక్షిణం: దుర్గామాణిక్యాల రావు స్థలం పడమర: ఆనె రాజకుమారి స్థలం ఉత్తరం: చింతమనేని సూర్యనారాయణ స్థలం	రూ.3,24,684/- +వడ్డీ +ఖర్చులు	27-02-2025 ఉదయం 11 గం॥లకు ద్వారకా తిరుమల బ్రాంచ్ నందు	70700 4112 979

స్థలం: ద్వారకాతిరుమల, 18-02-2025.

*సం/- **బ్రాంచి మేనేజర్***
ద్వారకా తిరుమల బ్రాంచ్ ద్వారకా తిరుమల

*సం/- **ఎం.దిలీప్***
సేల్స్ ఆఫీసర్
జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి॥